# ఇండియా ఫౌండేషన్ ఫర్ ఆర్ట్స్ ఆర్ట్స్ ప్రాక్టీస్ ప్రోగ్రామ్ లో

# కళా వేదికలు (Arts Platforms )

# విభాగం లో ప్రతిపాదనలకు పిలుపు

ఆర్ట్స్ ప్రాక్టీస్ ప్రోగ్రామ్ కళాకారులను వారి ప్రస్తుత ఆచరణను కొత్త దిశల్లో విస్తరించడానికి ప్రోత్సహిస్తుంది. ప్రతిపాదనలు ప్రస్తుతం చలామణీ లో ఉన్న ధోరణులను ప్రశ్నించవచ్చు, రూపం, సారం, మాధ్యమంలో కొత్త ప్రయోగాలు చేయవచ్చు. ప్రేరణాత్మకంగా, ప్రయోగాత్మకంగా స్థలం, ప్రేక్షకులు మరియు సమూహాలతో కొత్త ఆచరణలకి మార్గాలు వేస్తూ ప్రతిపాదనలు చేయవచ్చు.

**కళా వేదికలు:** కళాకారులు తమ కళా సాధనలో భాగం గా ఇతర కళాకారులతో సంఘీభావం పెంచుకోవటానికి ఆలోచనలు ఆచరణలు పంచు కోవటానికి తగిన వేదికలు ఏర్పాటు చేసుకోవాలని కోరుకుంటారు . తమ తమ స్వంత సాధనాలలో చాలా కాలం వంటరీగా గడపటం వలన కావచ్చు, తమ ఆచరణ కి ఆవల ఏమి జరుగుతోందో తెలుసు కోవాలన్న కోరిక వలన కావచ్చు. నలుగురి తో కలిసి ఏదో ఒక సామాజిక రాజకీయ పరిస్థితికి సమిష్టి గా స్పందించా లని కోరుకోవటం వలన కావచ్చు. ఎలాగైతేనేమి కళా వేదికలు ఏర్పరుచు కోవాలన్న కోరిక కలగటం డానికి తగిన వనరులు కావాలనుకోవటం సహజం.

Arts Practice Programme లో కళా వేదిక విభాగం లో భౌతికంగానో అంతర్జాలం లోనో కళా వేదికలు ఏర్పరచటానికి ప్రతిపాదనలు ఆహ్వానిస్తున్నాము .

ప్రాజెక్ట్ వ్యవధి: ఆరు నెలల వరకు

బడ్జెట్: గరిష్టంగా రూ. 3,00,000/- వరకు (మీరు ప్రతిపాదిత బడ్జెట్‌లో 30% మించకుండా గౌరవ వేతనం కోసం అభ్యర్థించవచ్చు)

క్యాలెండర్: సంవత్సరంలో ఏ సమయంలోనైనా ప్రతిపాదనలు పంపవచ్చు

**ప్రాజెక్ట్ ప్రతిపాదించడానికి అర్హత :** సంగీతం, ధ్వని, వచనం, నృత్యం, ఉద్యమం, థియేటర్, తోలుబొమ్మ, కథ చెప్పడం, మేజిక్, సర్కస్ మరియు ఇతర ప్రదర్శన కళలలో పనిచేసే కళాకారులు ఫిల్మ్ (డాక్యుమెంటరీ మరియు ఫిక్షన్), యానిమేషన్, ఫోటోగ్రఫీ, ఇన్‌స్టాలేషన్, న్యూ మీడియా, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, రోబోటిక్స్, ఇంటరాక్టివ్ ఆర్ట్స్, గేమింగ్, పెయింటింగ్, శిల్పం, ప్రింట్‌మేకింగ్, కామిక్ బుక్,

గ్రాఫిక్ కథనం తో సహా అన్ని రూపాల్లో పనిచేసే విజువల్ ఆర్టిస్టులు కళలు. క్యూరేటర్లు, ముఖ్యంగా గ్యాలరీలలో కానీ వెలుపల కానీ పనిచేసేవారు , కవులు, నవలా రచయితలు, సాహిత్య కళలతో పనిచేసే నాటక రచయితలు ప్రాక్టీషనర్లు ఇంటర్ డిసిప్లినరీ పనిలో ఉన్న వారు కూడా ప్రతిపాదనలు పంపవచ్చు.

**ఇతర అర్హతలు:** మీరు, మీతో సహాకరించే ఇతరులు కూడా భారతీయులై ఉండాలి.

**ప్రాజెక్ట్ ప్రతిపాదనలను పంపే వివరాలు:** మీరు మీ ప్రతిపాదనను ఇంగ్లీషుతో సహా ఏ భారతీయ భాషలోనైనా వ్రాయవచ్చు. ఇంగ్లీష్ లోనే కాకుండా ఇతర భారతీయ భాషలలో కూడా ప్రాజెక్టులను IFA ప్రోత్సహిస్తుంది. వివరాలకోసం సంప్రదించాలనుకుంటే ప్రతిస్పందన కోసం మీరు మీ ప్రశ్నలు మరియు ముసాయిదా ఆలోచనలను వ్రాతపూర్వక, ఆడియో లేదా వీడియో ఫార్మాట్లలో మాకు పంపవచ్చు. తుది ప్రతిపాదన మాత్రం రాత పూర్వకం గానే ఉండాలి.

ప్రతిపాదనలో మీ ప్రస్తుత కళల అభ్యాసం, ఆచరణ వివరాలు. మీ ఆలోచనలు, ఆసక్తులు, మీరు సృష్టించాలనుకుంటున్న రూపానికి సంబంధించిన వివరాలు, ఇతర వివరణలు, కాల క్రమం పట్టిక, బడ్జెట్, గతంలో మీరు చేసిన పని ఉదాహరణలు పంపించండి.

IFA సిబ్బంది నుండి ప్రతిస్పందన కోసం మీరు మీ ప్రశ్నలు మరియు డ్రాఫ్ట్ ఆలోచనలను వ్రాతపూర్వకంగా , ఆడియో లేదా వీడియో ఫార్మాట్‌లలో మాకు పంపవచ్చు.

జాన్ జేవియర్స్, ప్రోగ్రామ్ ఆఫీసర్: ఆర్ట్స్ ప్రాక్టీస్, సబ్జెక్ట్ లైన్‌తో john@indiaifa.org కి మీ ఫైనల్ ప్రతిపాదనను పంపండి. ఈమెయిల్ సబ్జెక్టు లైన్ లో 'Project Proposal for Arts Platforms (Arts Practice)' అని రాయండి. ప్రశ్నలు మరియు వివరణల కోసం దయచేసి అదే ఇమెయిల్ IDకి వ్రాయండి.

గమనిక : ఎంచుకున్న అన్ని ప్రాజెక్ట్‌లు IFA ద్వారా అమలు చేయబడతాయి.

పిల్లలతో సహా ప్రతి ఒక్కరికి మద్దతు ఇచ్చే, గౌరవించే మరియు రక్షించే సురక్షితమైన వాతావరణాన్ని సృష్టించడానికి IFA కట్టుబడి ఉందని గమనించండి. దరఖాస్తుదారు తప్పనిసరిగా ఈ ఆశయానికి కట్టుబడి ఉండాలి . అన్నీ వేళలా దీనిని సమర్థించాలి.